క్లుప్తంగా

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన



సత్తెనపల్లి: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 410 మంది వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు పొందారు. వీరిలో 208 మంది మహిళలు, 193 మంది పురుషులు, 9 మంది చిన్నారులు ఉన్నారు. గర్భిణులు 8 మంది, బాలింత ఒకరు ఉన్నారు. 66 మంది నేత్రవైద్య పరీక్షలు చేయించుకోగా 35 మందిని కళ్లజోళ్లు పొందేందుకు ప్రతిపాదించారు. వైద్యులు డాక్టర్ ఎస్.వి.ఎన్ సాయితేజ రెడ్డి, డాక్టర్ జి.సరస్వతి, డాక్టర్ బి.లక్ష్మణరావు, ఆప్తాలమిక్ అసిస్టెంట్ మధుబాబు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పి.శ్రీనివాసరావు, ఆరోగ్య పర్యవేక్షకురాలు జే సంపూర్ణాదేవి, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ డానియల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విస్తృత తనిఖీలు



పెదకూరపాడు: మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం విస్తృత తనిఖీ చేసి 85 సర్వీసులకు అదనపులోడు, రూ.3.45 లక్షలు అపరాధ రుసుం వేయటం జరిగినట్లు విజిలెన్స్ జీఎం ఎం.ఆర్ పరిద్స తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ 84 మంది 42 బృందాలుగా ఏర్పడి 3112 సర్వీసులు తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో 85 సర్వీసులు అదనపు లోడు గలిగినట్లు గుర్తించటం జరిగిందన్నారు. అదే విధంగా పలు సర్వీసులపై అపరాధ రుసుం వేసినట్లు చెప్పారు. ఈ తనిఖీలో ఎస్ఈ విజయ్, ఈఈ తులసిరామ్, అమరావతి డివిజన్ విద్యుత్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం



అవులవారిపాలెం(క్రోసూరు): మండలంలోని అవులవారి పాలెం గ్రామంలో డీఎంఎఫ్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, ఓవర్ హెడ్ ట్యాంక్‌ను సోమవారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కేశవరెడ్డి, నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

పెరికపాడులో శంకుస్థాపన..

మండలంలోని పెరికపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.77.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్, ఇంటింటికి కుళాయి (జలజీవన్ మిషన్) కార్యక్రమానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్, మస్తాన్‌రావు, ఎంపీపీ పి.కోటయ్య, షేక్ గఫూర్, కామేశ్వరీబాయి, రమణానాయక్, గార్లపాటి దాసు, వెలది అప్పారావు, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, అనుముల కోటిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు పల్నాటి వెంకన్న తిరునాళ్ల



గురజాల : పల్నాడు ప్రాంతంలో భక్తుల పాలిట కల్పవృక్షమై వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం జరగనున్నాయి. పల్నాడు ప్రాంతంలో భక్తుల కొంగు బంగారంగా పల్నాడు ప్రాంతంలోని ప్రజలకు తిరుమల తిరుపతి వెంకన్నగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వెంకటేశ్వరస్వామి తిరునాళ్లకు సర్వం సిద్ధం చేశారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురం గ్రామంలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి వారి తిరునాళ్లకు దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

- పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ
- వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

క్రోసూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించటం జరిగింది. క్రోసూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ పార్టీ జెండాను ఎగురవేశారు. అదే విధంగా సాయంత్రం పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ ప్రచార రథాలు ప్రారంభించి నాలుగురోడ్ల సెంటర్‌లోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ చూపించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. పార్టీ లక్ష్యం పేదలకు, రైతులకు, మహిళలకు సేవ చేయటమేనని అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనంకోసం, జనంలో నుంచి పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ

అచ్చంపేట: జనంలో నుంచి యువకులు, శ్రామికులు, రైతన్నల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరిపారు. ముందుగా పార్టీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య మాట్లాడుతూ ప్రజామోదంతో ముఖ్యమంత్రి అయి, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఎంపీపీ భూక్యా కృష్ణానాయక్, సర్పంచ్ షేక్ జాని, మాజీ సర్పంచ్ కంబాల వీరబాబు, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, మండల బీసీ నాయకులు షేక్ జాని, ఏఎంసీ డైరెక్టర్ మేకల శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు సందెపోగు పున్నారావు, తిరుపతయ్య, గాదె వీరాంజనేయులు, రౌతు గోపి, మాజీ సర్పంచ్ టీవీఎస్ మల్లిఖార్జునరావు, సచివాలయాల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఈమని బ్రహ్మారెడ్డి, కోగంటివారిపాలెం సర్పంచ్ నాగిరెడ్డి, కొంపెర్ల రోశయ్య పాల్గొన్నారు.



పార్టీ ప్రచార రథాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

గణపవరంలో..

రాజుపాలెం: మండలంలోని గణపవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్ అంటూ పార్టీ కార్యాలయంలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తేలుకుట్ల చంద్రమౌళి, సర్పంచ్ బొంతమాల నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ మంచు నందనం, బాలిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట తప్పని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

నకరికల్లు: చెప్పిన మాట తూచా తప్పకుండా పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక హుస్సేన్ హాస్పిటల్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి జగన్నినాదాలతో హోరెత్తించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిన తరువాత రాజకీయ సంచలనాలకు నాంది పలికిందన్నారు. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యేతో మొదలై దేశంలో తొలిసారిగా అధికశాతం సీట్లు సాధించి చరిత్ర సృష్టించిందని అన్నారు. పేద ప్రజల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించి పేదల ఇంటికి పథకాలు చేర్చిన గొప్ప మనసున్న నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దూదేకుల హుస్సేన్‌బీ బాషా, మండల కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్ హుస్సేన్, యూత్ కమిటీ అధ్యక్షులు గుత్తికొండ నన్నేసా, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముప్పాళ్ల మస్తాన్‌వలి, శాగం చంద్రశేఖర్ రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, పరసా సాంబయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సక్రూనాయక్, నాగుల్‌మీరా, చౌడారెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేద్దాం

అమరావతి: భవిష్యత్ ఎన్నికలలో కార్యకర్తలందరూ నిరంతరం పార్టీ విజయం కోసం కృషి చేయాలని రాష్ట్ర కాపు సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు, అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో పేద ప్రజల ఆశాజ్యోతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని, వైఎస్ ఆశయాలను కొనసాగించి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారన్నారు. అధికారం కోసం టీడీపీ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మొద్దన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ప్రజలంతా జగన్ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ హుష్మీ, పార్టీ నాయకులు నంబూరు బాబురావు, అలపాటి వీరయ్య, నాయుడు రాంబాబు, అలా లక్ష్మీనారాయణ, నందూరు కరుణకుమార్, రోశిబాబు, రోశయ్య, రాంబాబు, పలు గ్రామాల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు

ముస్లింలకు అండగా నిలిచిన ప్రభుత్వమిది

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

ముప్పాళ్ల: ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వమని, వారికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండల కేంద్రం ముప్పాళ్లలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తే, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ముస్లింలకు మంచి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో అండగా ఉండాలన్నారు. ముందుగా సత్తెనపల్లి నుంచి బుల్లెట్‌పై ఇరుకుపాలెం, మాదల, బొల్లవరం అడ్డరోడ్డు, చాగంటివారిపాలెం రోడ్డు మీదుగా ముప్పాళ్ళ వరకు ర్యాలీగా వచ్చారు. చాగంటివారిపాలెంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ముప్పాళ్ళ గ్రామంలోని వీధుల్లో బుల్లెట్ వాహనంతో ర్యాలీగా పర్యటించారు. వైఎస్సార్‌సీపీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో అండగా ఉండాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పడాల శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, శిరిగిరి గోపాలరావు, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, సర్పంచ్ కె.సతీష్, మైనార్టీ నాయకులు ఎస్‌కే హుస్సేన్, షేక్ ఖాశిం, గ్రామ పార్టీ అధ్యక్షుడు జానీబాషా, హజ్జర్‌వలి, యువజన విభాగం అధ్యక్షుడు సుభాని, మాదల ఉప సర్పంచ్ సైదా, పీలా లక్ష్మయ్య, గంజి శ్రీనివాసరావు, జానకీరెడ్డి పాల్గొన్నారు.



ముప్పాళ్ళలో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అన్ని వర్గాల మెప్పు పొందుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని వన్నాయపాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన 50 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బోనం నాగేశ్వరరావు, బండ్లమూడి శివ, శివ ఆంజనేయులు, నారాయణ పురపు శ్రీను, శివయ్య, లింగాల సుబ్బయ్య, ఏదుల ధర్మయ్య, దేవండ్ల శ్రీను, ఏదుల రాజు, గంజనబోయిన బ్రహ్మయ్య, కోడుముల కోటేశ్వరరావు, హనుమంతరావు, రామాంజనేయులు, పిచ్చయ్య, చిన్న వీరయ్య, బోనం సూర్యనారాయణ, రవి, పత్తి శ్రీను కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలు, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శంకరరావు చేస్తున్న కృషికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, చింతారెడ్డి సాయిరెడ్డి, సర్పంచ్ మేకల వెంకటస్వామి, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, సాంబశివరావు, సుబ్బయ్య, సాయిగణేష్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేటలో భారీగా చేరికలు..

అచ్చంపేట: మండలంలో టీడీపీ రెండు వర్గాలుగా చీలిపోయింది. కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. దీనికి తోడు గత అయిదేళ్లుగా కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఏ ఒక్కరి ప్రమేయం లేకుండా అర్హతే ప్రామాణికంగా అందుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు. అనేక మంది స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఇందులో భాగంగానే సోమవారం రాత్రి కొత్తపల్లి గ్రామానికి చెందిన 12 కుటుంబాల యాదవరాజులు స్వచ్ఛందంగా క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి తరలివెళ్లారు. వారందరికీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అందరికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. తాను నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి గడపకు వెళ్లానన్నాను. వారి సమస్యలు చాలా వరకు పరిష్కరించానని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో పటాపంచల నాగేశ్వరరావు, పెద్ద వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, తెల్లమేకల లక్ష్మీనారాయణ, చిన్న కోటయ్య, కొత్తపల్లి ఏడుకొండలు, ఆవులు వెంకటేష్, గుర్రం ఆంజనేయులు, చిమట మొగలయ్య, గుర్రయ పున్నయ్య, గుర్రం గురవరాజు, పాడి నరసింహారావు తదితరులున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మాజీ సర్పంచ్ మార్కపూడి దేవదానం, గ్రామ పార్టీ మాజీ కన్వీనర్ తెల్లమేకల అంకమ్మరావు, సచివాలయాల కన్వీనర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాత ప్రభుత్వానికి అండగా నిలవాలి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

బెల్లంకొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని, పేదల ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. సోమవారం రాత్రి మండలంలోని కందిపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. 'సిద్ధం' అంటూ గ్రామ యువకులు ఏర్పాటు చేసిన చిత్రం వద్ద ఎమ్మెల్యే ఎన్నికల రణరంగానికి సిద్ధం అంటూ యువకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పాలనలో పెనుమార్పులను ముఖ్యమంత్రి తెచ్చారన్నారు. ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగాల్సిన అవసరం లేకుండా ఇంటివద్దకే అందిస్తున్నారన్నారు. రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో దివంగత నేత వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు బూదాటి మరియదాసు, అహ్మద్ పాషా, గ్రామ సర్పంచ్ కంభంపాటి పాపా, జయప్రకాష్, ఎంపీటీసీ రేగులగడ్డ తిరుపతమ్మ, శ్రీను, చింతారెడ్డి సాయిరెడ్డి, ప్రసాదరెడ్డి, భద్రయ్య, గ్రామ నాయకులు మర్రి చంద్రారెడ్డి పాల్గొన్నారు.



కందిపాడులో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు, నాయకులు

కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి



మాచర్ల రూరల్: కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపల్లి జంక్షన్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. మాచర్ల నుంచి నాగార్జున సాగర్ వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అటుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న సుమారు 60 ఏళ్లున్న కేతావత్ శంకర్ నాయక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో శంకర్ రోడ్డుపై పడి తలపగిలి అక్కడికక్కడే చనిపోయాడు. శంకర్ నాయక్ పట్టణంలోని వినాయకుని గుట్ట ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఈ మేరకు విజయపురిసౌత్ ఎస్ఐ కొండారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్వ మానవాళి శాంతి మార్గంలో నడవాలి

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో ముస్లిం సోదరులకు ఖర్జూరాలు పంపిణీ

సత్తెనపల్లి: సర్వ మానవాళి శాంతి మార్గంలో నడవాలని ఇస్లాం సూచిస్తుందని, ప్రతి వ్యక్తి చెడుకు దూరంగా సన్మార్గంలో నడవాలని బోధిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు ప్రారంభం సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని మర్కస్ మసీదు(పెద్ద మసీదు)లో ముస్లిం సోదరులను మంగళవారం కలిసి ఖర్జూరాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా ప్రసాదించిన పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ అవతరించింది రంజాన్ మాసంలోనేనని, ఈ మాసంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మికంగా గడిపేందుకు ముస్లిం సోదరులు ప్రాధాన్యత ఇస్తారన్నారు. తమ జీవితంలో పాటించాల్సిన పంచ నియమాలను మహమ్మద్ ప్రవక్త సూచించాడని, అవే ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్‌యాత్ర అన్నారు. వీటిలో నమాజ్, రోజా, జకాత్‌ను ముస్లింలు రంజాన్ మాసంలో మరింత భక్తితో పాటిస్తారన్నారు. ఇస్లాం ధర్మాలు, నియమ నిబంధనలు పాటించి అందరూ మంచి మార్గంలో నడిచేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబును ముస్లిం పెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్ మీరాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ షేక్ కరీమ్, ముస్లిం పెద్దలు, తదితరులు ఉన్నారు.



మర్కస్ మసీదు వద్ద ముస్లిం సోదరులకు ఖర్జూరాలు అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన బాలుడు

సత్తెనపల్లి: బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన బాలుడిని వ్యాపారులు పట్టుకొని మంగళవారం పట్టణ పోలీసులకు అప్పగించారు. పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో అయినవోలు నరసింహారావుకు చెందిన బంగారు దుకాణంలో ఎవరూ లేక పోవడాన్ని గమనించిన బెల్లంకొండ మండలానికి చెందిన మైనర్ బాలుడు దుకాణంలో రూ.2,500 దొంగిలించాడు. సీసీ కెమెరాలో రికార్డు కావడంతో చోరీకి పాల్పడిన బాలుడ్ని పోలీసులకు అప్పగించారు. కాగా తల్లిదండ్రులు లేని ఆ బాలుడు గతంలో సాయిబాబా దేవాలయంలో కూడా చోరీకి పాల్పడ్డాడని, చిల్లర దొంగతనాలు చేస్తుంటాడని పలువురు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. మరోసారి దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేసి పోలీసులు పంపించారు.

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



దుర్గి: రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు పోషకులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను ముటుకూరు పశు వైద్యశాల పరిధిలోని వివిధ గ్రామాలలో పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కంచరగుంట, ముటుకూరు, పోలేపల్లి, తేరాల గ్రామాలలో స్థానిక పశు వైద్యాధికారి వై.నాగవల్లి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహాయకులు పశు పోషకులను కలిసి సంబంధిత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగవల్లి మాట్లాడుతూ ఈ కార్డు వలన రైతులకు చాలా ఉపయోగాలున్నాయని, పశువులకు వేసిన టీకాల వివరాలు నమోదు చేస్తామని రైతులకు వివరించారు. పశువులకు సంబంధించి నట్టల నివారణ, గాలికుంటు, గొంతు వాపు, జబ్బ వాపు, బ్రూసిల్లా వ్యాధుల వివరాలు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా వైఎస్సార్ పశు బీమా పథకం నమోదు చేసుకొని రైతులు నష్టపోకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏలు నీలిమ, నాగసాయినాయక్, ఆఫీస్ సబార్డినేట్ సుధీర్, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీస్ కవాత్

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో పోలీస్ కవాత్ మంగళవారం మాచవరం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ పోలీస్ కవాత్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలైన తురకపాలెం, కొత్తపాలెం, పిన్నెల్లి గ్రామాల్లో పోలీస్ కవాత్ నిర్వహించారు. పోలీసులు తుపాకులతో ఒక్కసారిగా భారీ సంఖ్యలో హాజరు కావడంతో గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో మాచవరం ఎస్ఐ అమీనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం



పారుపల్లి(క్రోసూరు): మండలంలోని పారుపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్య శిబిరం రెండవ రోజు మంగళవారం కొనసాగింది. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బాలఅంకమ్మబాయి శిబిరానికి హాజరైన రోగులకు వైద్యపరీక్షలు చేశారు. వారిలో జ్వరంతో బాధపడుతున్న మహిళకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలఅంకమ్మబాయి మాట్లాడుతూ గ్రామంలో జ్వరాల కేసులు లేవని, సోమవారం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో చేరిన జ్వర పీడితులు ముగ్గురు డిస్చార్జి అయినట్లు చెప్పారు. గ్రామంలో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారన్నారు. గ్రామ ప్రజలకు జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి శిఖాశ్యాంసన్, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పీ, సిబ్బంది పాల్గొన్నారు.